

వాసవి మాతకు ప్రత్యేక పూజలు

• వాసవీ మాతకు నీరాజనం



శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మ వారి జయంతిని శనివారం భక్తులు భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. పెనుగొండ మూల విరాట్ నగరేశ్వర మహిషాసుర మర్దని, వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయం, వాసవి శాంతి ధామ్ భక్తులతో కిటకిట లాడింది. 7లో

• శ్రీవారి కల్యాణ.. బ్రహ్మోత్సవాలు ప్రారంభం



కాళ్లకూరు శ్రీ వేంకటేశ్వరస్వామి

ద్వారకా తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి వైశాఖ మాస బ్రహ్మోత్సవాలు శనివారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. వేద మంత్రాలు, మంగళ వాయిద్యాల మధ్య పెళ్లి కుమారుడు, పెళ్లి కుమార్తెలుగా ఉభయ దేవేరులతో స్వామి ముస్తాబయ్యారు. మరోవైపు కాళ్ల మండలం కాళ్లకూరు శ్రీ వేంకటేశ్వరస్వామి వార్షిక కల్యాణ మహోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. సంతానం కోసం దంపతులు స్వామి వారి గరుడ పొంగిలి విశేష ప్రసాదాన్ని స్వీకరించారు. - 7లో



ద్వారకా తిరుమలలో పెళ్లి కుమారుడు, పెళ్లి కుమార్తెలుగా శ్రీవారు, అమ్మవార్లు

భీమవరం ఉష్ణోగ్రతలు
గరిష్ఠం : 35.0
కనిష్ఠం : 25.0

వలంటీర్లు.. ప్రజలకు ఐదేళ్ళుగా సేవలందించారు. అధికార పార్టీ ఒత్తిడికి గురై కొందరు రాజీనామా చేశారు. ఎన్నికల్లో ఆ పార్టీ అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం చేశారు. ఇప్పుడు ఇలాంటి వీరంతా తలలు పట్టుకుంటున్నారు. రాజీనామా చేసి తప్పు చేశామంటూ మదన పడుతున్నారు. వైసీపీ ప్రభుత్వం తిరిగి రాకపోతే తమ పరిస్థితి ఏమిటోనంటూ ఆందోళన చెందుతున్నారు.

- కూటమి ప్రభుత్వం వస్తుందని బలంగా ప్రచారం
- రాజీనామాలు చేయని వారికి యథావిధిగా వేతనం
- వచ్చే ప్రభుత్వంలో పది వేల వేతనంతో జాక్‌పాట్



రాజీనామా చేసి తప్పు చేశామా?

మాజీ వలంటీర్ల కుంగుబాటు

(భీమవరం-ఆంధ్రజ్యోతి)

వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రూ.5 వేలు వేతనంతో జిల్లాలో 9 వేల 200 మంది వలంటీర్లను నియమించింది. ఐదేళ్లపాటు వీరితో పనులు చేయించుకున్న సర్కార్.. ఎన్నికల సమయం రాగానే వారితో రాజీనామాలు చేయించేందుకు అధికార పార్టీ నేతలు ఒత్తిడి తెచ్చారు. ఇలా రాజీనామా చేసిన వారినే, మళ్లీ అధికారంలోకి వచ్చిన తర్వాత వలంటీర్లుగా గుర్తించామని మభ్యపెట్టింది. ప్రభుత్వం నుంచి వేతనం ఇస్తూ.. పార్టీకి సేవలందించాలి అనే తీరులో వీరి వ్యవహారం సాగింది. నియోజకవర్గ నేతల ఒత్తిడి, పెట్టిన ఇబ్బందుల కారణంగా జిల్లాలో నాలుగు వేల 200 మంది బలవంతంగా రాజీనామాలు చేశారు. ఇలా రాజీనామాలు చేసిన వీరికి ప్రభుత్వం వేతనం ఇవ్వలేదు. నేతలు కూడా కొద్దిపాటి సొమ్ముతో సరిపెట్టారు. ఒక్కొక్క వలంటీరుకు ఐదు వేలు చొప్పున ఇచ్చి ప్రచారంలో వారి సేవలను వినియోగించుకున్నారు. రాజీనామా చేయని వలంటీర్లకు మాత్రం ప్రభుత్వం గత నెలతోపాటు, ఈ నెల వేతనం కూడా ఇచ్చింది. పది వేలు లబ్ధి పొందారు. ముందు ముందు ప్రభుత్వం వారి సేవలు కొనసాగించనుంది. తెలుగుదేశం పార్టీ కూటమి మేనిఫెస్టోలో వలంటీర్లకు పది వేలు వేతనం ఇస్తామంటూ ప్రకటించింది. దీంతో వీరు పునరాలోచనలో పడ్డారు. ఎంత ఒత్తిడి చేసినా సరే ఐదు వేల మంది వలంటీర్లు రాజీనామాకు ససేమిరా అన్నారు. ప్రభుత్వం మారితే రాజీనామా చేయని వలంటీర్లు మాత్రం యథావిధిగా కొనసాగుతారు. వారికి పది వేల గౌరవ వేతనం లభిస్తుంది. మరోవైపు ప్రభుత్వ ప్రోత్సాహకాలు ఉంటాయి.

ఎన్నికల సంఘం ఆదేశాలకు వక్రభాష్యం

వలంటీర్లను ఎన్నికల విధులకు దూరంగా ఉండాలని ఎన్నికల సంఘం ఆదేశించింది. ఎన్నికల షెడ్యూలు అమలులోకి వచ్చిన తరువాత విధులకు దూరంగా ఉంచాలని ఎన్నికల సంఘం స్పష్టం చేసింది. దీనికి వైసీపీ వక్ర భాష్యం చెప్పింది. టీడీపీ, జనసేన, బీజేపీ కుట్ర వల్లే వలంటీర్లను పక్కన పెట్టారని వైసీపీ నేతలు నూరి పోశారు. ఇక తామకు వలంటరీ విధుల్లో ఉంచరంటూ భయపెట్టింది. వైసీపీ నేతలను నమ్మి వలంటీర్లు ఒక్కొక్కరుగా రాజీనామాలు చేశారు. కూటమిపై తప్పును ఎగదోచి ప్రజల్లో సానుభూతి పొందాలని వైసీపీ కుయుక్తులు పన్నింది. వైసీపీ నేతల వలలో వలంటీర్లు చిక్కుకున్నారు. జిల్లావ్యాప్తంగా 4 వేల 200 మంది రాజీనామాలు సమర్పించారు. ఎన్నికల ప్రచారాల్లోనూ పాల్గొన్నారు. బలవంతంగా వారిని వీధుల్లోకి తెచ్చారు. ఎన్నికల వేళ వారి ప్రభావం ఏ మాత్రం కనిపించలేదు. వలంటీర్లను జీతాలు తీసుకొనే సేవకులుగానే గుర్తించారు. వలంటీర్ల ప్రభావం ఎన్నికల్లో ప్రయోజనం చేకూరలేదు. ఇలా వైసీపీకి నష్టం వాటిల్లింది. నేతలు మాట విని రాజీనామాలు చేసిన వలంటీర్లకు దిక్కులు చూస్తున్నారు. ప్రభుత్వం మారితే తమ పరిస్థితి ఏమిటంటూ వాపోతున్నారు.

ప్రభుత్వం మారితే కష్టమే

రాష్ట్రంలో ప్రభుత్వం మారుతుందన్న సంకేతాలు బలంగా వినిపిస్తున్నాయి. ఇప్పటికే టీడీపీ కూటమిలో జోష్ పెరిగింది. అభ్యర్థులకు ముందస్తు శుభాకాంక్షలు చెప్పే వారి సంఖ్య పెరిగింది. మరోవైపు వైసీపీ అభ్యర్థుల శిబిరాలు వెలవెలబోతున్నాయి. వీరిని కలిసే నేతలు కరువయ్యారు. చాలా మంది ముఖం చాటేస్తున్నారు. ఎన్నికల రోజున కార్యకర్తలు కూడా పోలింగ్ స్టేషన్‌లు వద్ద కానరాలేదు. ప్రచారం నిర్వహించలేదు. అభ్యర్థులు వలంటీర్లపైనే ఆధారపడాల్సి వచ్చింది. వీరు లేకపోతే ఎన్నికలే లేవంటూ వైసీపీ అభ్యర్థులు వ్యాఖ్యానిస్తున్నారంటే ఆ పార్టీకి కార్యకర్తల లోటు ఎంతగా ఉందో అర్థమవుతుంది. వైసీపీ కార్యకర్తలను వదిలేసి తమను బలి చేసిదంటూ వలంటీర్లు మదనపడుతున్నారు. చేతులు కాలాక ఆకులు పట్టుకున్న చందాన తయారైందని కుమిలిపోతున్నారు. రెండు నెలలపాటు వలంటీర్ల సేవలను వినియోగించుకోని ప్రభుత్వం జూన్‌లో మళ్లీ వారిని తెరపైకి తేనుంది. రెండు నెలలపాటు పెన్షన్‌లు ఇవ్వడంలోనూ ప్రభుత్వం దొంగబుద్ధి చూపింది. ఇంటింటికి పెన్షన్ ఇవ్వకుండా వృద్ధులను వేధించింది. జూన్‌లో ఆ బాధ తొలగిపోయే అవకాశం ఉంది. రాజీనామా చేయని వలంటీర్లకు ఇప్పటికే వేతనం ఇస్తోంది. జూన్ పెన్షన్‌లను అందుబాటులోవున్న వలంటీర్ల ద్వారా ఇచ్చే అవకాశం కనిపిస్తోంది.

మీకు సొమ్ములిచ్చారా ?

ఓటర్లకు డబ్బుల పంపిణీలో గోల్‌మాల్

'అమ్మా.. మీ కుటుంబంలో ఎన్ని ఓట్లు వున్నాయి ? మా పార్టీ తరపున ఓటుకు ఎంత మొత్తంలో సొమ్ములు ఇచ్చారు ? డబ్బులు పంపిణీ సక్రమంగా జరిగిందా ? లేదా ?' అంటూ సభ్యులు పలు ఇళ్లకు వెళ్లి ఆరా తీశారు. అయితే చాలా మంది తమకు సొమ్ములు అందలేదని చెబుతున్నారని వైసీపీకి చెందిన పలువురు నాయకులు చెప్పారు.

- పాలకొల్లు వైసీపీ అభ్యర్థికి ఫిర్యాదుల వెల్లువ
- యలమంచిలిలో అనుచరులతో ఇంటింటి సర్వే
- వెయ్యి మందికి అందలేదని ఆరోపణలు

పాలకొల్లు/యలమంచిలి/పాలకొల్లు రూరల్, మే 18 : ఎంకి పెళ్లి.. సుబ్బి చావుకు వచ్చిందన్న తీరుగా తయారైంది పాలకొల్లులో వైసీపీ పరిస్థితి. పోలింగ్ ముగిసిన తర్వాత సాధారణంగా ఆయా పార్టీలు గెలుపోటములపై సర్వే చేస్తుంటాయి. గ్రామాలు, వార్డుల వారీగా ఓటింగ్ సరళిపై పార్టీ శ్రేణులతో కలిసి ఆరా తీస్తాయి. కాని, ఈ నియోజకవర్గంలో వైసీపీ ఇందుకు భిన్నంగా వ్యవహరిస్తోంది. ఎన్నికల సమయంలో ఓటుకు నోటు కింద కొందరికి రూ.1,500, మరికొందరికి రూ.1000, చివరికి రూ.100 కూడా పంపిణీ చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో పార్టీ అభ్యర్థి గుడాల శ్రీహరి గోపాలరావు(గోపి) వ్యవహరించిన తీరుపై పార్టీలో భిన్నస్వరాలు వినిపించాయి.

పట్టణంలోని తన కార్యాలయంలో శనివారం నాయకులు, కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో ఆయన నాయకులు, కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. 'సైలెంట్ ఓటింగ్ జరిగింది. మనకు అధిక శాతం ఓట్లు వచ్చే అవకాశం ఉంది. చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధిని చూసి జనం ఓట్లు వేశారు. కనీసం వెయ్యి ఓట్ల మెజారిటీతో గెలుస్తున్నాం' అంటూ ఆయన ధీమా వ్యక్తం చేశారు. అయితే ఈ సమావేశానికి అధిక శాతం మంది నాయకులు డుమ్మా కొట్టారు. సొమ్ముల పంపిణీపై కొందరు మహిళలు ఆరా తీయడానికి ప్రయత్నించగా, ఆ విషయాలు వ్యక్తిగతంగా మాట్లాడదామని దాటవేశారు. సొమ్ములు అందరికీ పంపిణీ జరగలేదని, తనపై లేనిపోని అభాండాలు వేస్తున్నారని గోపి ఆవేదన వ్యక్తం చేసినట్లు సమాచారం. దీనిపై అధిష్టానానికి మొరపెట్టుకోగా 20 మంది బృందంతో తొలుత యలమంచిలి మండలంలో శనివారం ఇంటింటా సర్వే చేపట్టారు. సొమ్ముల పంపిణీలో అవకతవకలపై ఆరోపణలు చేసిన వారు 700 మంది కమ్మ, 150 మంది కాపు, 150 మంది ఇతర సామాజిక వర్గాలకు చెందిన ఓటర్లకు డబ్బులు ఇవ్వలేదని వివరాలను బృందానికి అందజేశారు. అయితే గ్రామంలో సొమ్ముల పంపిణీలో క్రియాశీలకంగా వ్యవహరించిన పలువురు నాయకులు ఈ సర్వేతో ఖంగుతిన్నారు.



యలమంచిలిలో ఓటర్లను సొమ్ములు అందాయా అని ఆరా తీస్తున్న అధికార పార్టీకి చెందిన బృందం

వైసీపీ అభాసుపాలు

ఎన్నికలైన తర్వాత ఇలాంటి విచారణ జరగడంపై పలువురు ముక్కున వేలేసుకుంటున్నారు. ఇప్పటి వరకు జరిగిన ఏ ఎన్నికల్లోనూ ఇలా సర్వే చేసి మీ డబ్బులు అందాయా ? లేదా ? అని ఆరా తీసిన దాఖలాలు లేవని వృద్ధులు చెబుతున్నారు. ఇప్పటికే డబ్బుల పంపిణీలో అభాసుపాలైన వైసీపీ ఇప్పుడు.. సర్వే చేసి మరింత నవ్వులపాలైంది. పార్టీలో కొందరు గోపికి అనుకూలంగా సానుభూతి కనబరుస్తుండగా, మరికొందరు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇలా జరిగితే రానున్న మున్సిపల్ ఎన్నికలలో వార్డుల్లో ఒక్క సభ్యుడినైనా నిలబెట్టగలమా ? అని కొందరు వాపోతున్నారు. ఇప్పుడు నియోజకవర్గంలో ఎక్కడ చూసినా ఈ సర్వేపైనే మాట్లాడుకుంటున్నారు.

శాంతి భద్రతలపై అప్రమత్తం : కలెక్టర్

భీమవరం టౌన్, మే 18 : శాంతి భద్రతలకు విఘాతం కలిగించే చర్యలను ఉపేక్షించేది లేదని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సుమిత్‌కుమార్ హెచ్చరించారు. 'పోలింగ్ అనంతరం రాష్ట్రంలో పలుచోట్ల అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకున్న దృష్ట్యా రెవెన్యూ, పోలీస్ వ్యవస్థలను అప్రమత్తం చేశాం. మన జిల్లాలో ఇలాంటి ఘటనలకు తావులేనప్పటికీ కౌంటింగ్ వరకు, ఆ తర్వాత అన్ని వర్గాలను అప్రమత్తం చేస్తూ పరిస్థితులను సమీక్షిస్తున్నాం. క్షేత్రస్థాయిలో తహశీల్దార్లు, పోలీసులకు తగు ఆదేశాలు ఇచ్చాం. చెక్ పోస్టుల వద్ద నిఘా కట్టుదిట్టం చేశాం. శుక్రవారం పోస్టల్ బ్యాలెట్, హోం ఓటింగ్ బాక్సులను తరలించి స్ట్రాంగ్ రూముల్లో భద్రపరిచాం. పోటీలో వున్న అభ్యర్థులు, వారి ఏజెంట్లు ఎప్పుడైనా స్ట్రాంగ్ రూములను పరిశీలించుకునే అవకాశాన్ని కల్పించాం' అని వివరించారు.

పాలిటెక్నిక్‌పై ప్రభుత్వానికి చిన్నచూపు

పాలిటెక్నిక్‌లో సీటు వస్తే లక్కీ.. అనుకున్న కాలేజీ వస్తే మరింత లక్కీ.. జీవితం సగం సెటిల్ అయిపోయినట్లే అని అంతా భావించేవారు.. ఒకప్పుడు. ఇప్పుడు పాలిసెట్ రాసి ఉత్తీర్ణత సాధిస్తే.. కౌన్సెలింగ్ ఎప్పుడో తెలియదు. సీట్ల అలాట్‌మెంట్ ఎప్పుడో తెలియదు. తరగతులు ఎప్పుడు ప్రారంభమవుతాయో తెలియదు..! వైసీపీ ప్రభుత్వ హయాంలో మూడేళ్లుగా ఇదే పరిస్థితి ఏర్పడింది. ఈ క్రమంలో చాలా మంది విద్యార్థులు పాలిటెక్నికల్‌లో చేరేందుకు మక్కువ చూపడం లేదు. ఫలితంగా పాలిటెక్నిక్ కళాశాలల నిర్వహణ కష్టంగా మారింది.



- గత ఏడాది కౌన్సెలింగ్, సీట్ల అలాట్‌మెంట్‌లలో జాప్యం
- చాలామంది విద్యార్థులు కోర్సుల్లో చేరని వైనం
- డిగ్రీతోపాటు ఇతర రాష్ట్రాలకు వలస
- ఈ ఏడాది కౌన్సెలింగ్, సీట్ల భర్తీ ఎప్పటికి పూర్తయ్యేనో ?
- ఆందోళనలో పాలిటెక్నిక్ కళాశాలల యాజమాన్యాలు

భీమవరం ఎడ్యుకేషన్, మే 18 : జిల్లాలో ఎనిమిది పాలిటెక్నిక్ కళాశాలల్లో 3,398 సీట్లు అందుబాటులో ఉన్నాయి. ఈ ఏడాది పాలిసెట్‌లో 6,589 మంది పరీక్ష రాసి, 5,813 మంది ఉత్తీర్ణత సాధించారు. పూర్తిస్థాయిలో సీట్లు భర్తీ అయ్యే అవకాశం ఉండడంతో కళాశాలల యాజమాన్యాలకు ఆశలు కల్పిస్తోంది. మరోవైపు ప్రభుత్వం కౌన్సెలింగ్ ప్రక్రియ తేదీ ప్రకటించకపోవడం, గత ఏడాదిలా జాప్యం చేస్తే విద్యార్థులు వలస పోతారన్న ఆందోళన వ్యక్తమవుతోంది. దీంతో పాలిసెట్‌లో విద్యార్థుల ఉత్తీర్ణుల సంఖ్య ఉన్నప్పటికీ సీట్ల భర్తీలో సందేహాలు తప్పడం లేదు.

ప్రభుత్వ విధానం.. సీట్ల భర్తీ డుమ్మా

ప్రభుత్వం 2023 మేలో పాలిసెట్ నిర్వహించి, అదే నెలలో ఫలితాలు విడుదల చేసింది. 4,500 మందికిపైగా విద్యార్థులు ఉత్తీర్ణత సాధించడంతో జూన్‌లో కౌన్సెలింగ్ నిర్వహించారు. ఆ ఏడాది సీట్ల భర్తీ బాగుంటుందని అంతా అనుకున్నారు. కాని, కౌన్సెలింగ్ పూర్తయిన తర్వాత ప్రభుత్వం కళాశాలల ఎంపికలో జాప్యం చేసింది. అది పూర్తయిన తర్వాత సీట్ల అలాట్‌మెంట్‌లో మరింత ఆలస్యం చేస్తూ ఆగస్టు వరకు పాలిటెక్నిక్ విద్యా

(మిగతా 8వ పేజీలో)

ప్రశాంతంగా ఏపీ ఈఏపీ సెట్


ఏలూరులో హాల్ టిక్కెట్లను తనిఖీ చేస్తున్న సిబ్బంది

ఏలూరు రూరల్, మే 18: రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలల్లో ఇంజినీరింగ్, అగ్రికల్చర్, సెరీకల్చర్, ఫార్మసీ కోర్సుల్లో ప్రథమ సంవత్సరంలో అడ్మిషన్లకు ఈఏపీ సెట్‌లో భాగంగా శనివారం ఇంజినీరింగ్ విభాగంలో పరీక్షలు నిర్వహించారు. ఏలూరులోని సీఆర్‌ఆర్ ఇంజినీరింగ్, రామచంద్ర ఇంజినీరింగ్, సిద్ధార్థ ఫెస్ట్ కళాశాలలో పరీక్ష నిర్వహిస్తున్నారు. జేఎన్‌టీయూ కాకినాడ పర్యవేక్షణలో ఈనెల 23 వరకు ఉదయం 9 నుంచి 12 గంటల వరకు మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5.30 వరకు ప్రతిరోజూ రెండు షిఫ్టుల్లో ఆన్‌లైన్ విధానంలో పరీక్షలు జరుగుతున్నాయి. శనివారం 472 మంది విద్యార్థులకు గాను 460 మంది విద్యార్థులు హాజరయ్యారు. ప్రశాంతంగా పరీక్షలు జరిగాయి.

'పశ్చిమ' జిల్లాలోని ఆరు పరీక్ష కేంద్రాల్లో..

భీమవరం ఎడ్యుకేషన్ : పశ్చిమ గోదావరి జిల్లాలోని ఆరు పరీక్ష కేంద్రాలలో ఇంజనీరింగ్ విభాగంలో పరీక్ష నిర్వహించారు. భీమవరంలోని ఎస్‌ఆర్‌కేఆర్ ఇంజనీరింగ్ కళాశాల పరీక్ష కేంద్రంలో 175కి 168 మంది, డీఎన్నార్ ఇంజనీరింగ్ కళాశాల పరీక్ష కేంద్రంలో 150కి 145 మంది, విష్ణు ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ పరీక్ష కేంద్రంలో 100కి 97, నరసాపురం స్వర్ణాంధ్ర ఇంజనీరింగ్ కళాశాల పరీక్ష కేంద్రంలో 156కి 150 విద్యార్థులు, శశి ఇంజనీరింగ్ కాలేజీలో 204 మందికి 197 మంది హాజరయ్యారుర. వాసవీ ఇంజనీరింగ్ కాలేజీలో కూడా పరీక్షలు నిర్వహించారు.

విద్యాబోధనలో అలసత్వం వద్దు

» విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాశ్


దండగర్రలో పదో తరగతి టాపర్లతో మాట్లాడుతున్న ప్రవీణ్ ప్రకాశ్

తాడేపల్లిగూడెం రూరల్/ భీమడోలు/ ఉంగుటూరు, మే 18 : విద్యార్థులకు అందించే విద్యాసామగ్రిలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకూడదని, విద్యాబోధనలో అలసత్వం వహిస్తే సహించేది లేదని విద్యాశాఖ రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాశ్ ఆదేశించారు. తాడేపల్లిగూడెం పట్టణంలో విద్యాకానుక స్టాక్ పాయింట్, పాఠ్యపుస్తకాల స్టాక్ పాయింట్‌లను పరిశీలించారు. తాడేపల్లిగూడెం మండలం దండగర్ర జడ్పీ ఉన్నత పాఠశాలలో ఐఎఫ్‌పీ కిట్‌లను ఎలా ఉపయోగిస్తున్నారో ఉపాధ్యాయులచే ఆపరేట్ చేయించారు. అనంతరం గ్రామంలో పదో తరగతి టాపర్‌తో మాట్లాడారు. అనంతరం ఏలూరు జిల్లాలోని భీమడోలు మండలం భీమడోలు, గుండుగొలను హైస్కూళ్లు, ఉంగుటూరు మండలం నారాయణపురం మహాత్మా గాంధీ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం ఆయన సందర్శించారు. భీమడోలు మండలంలో పాఠ్యపుస్తకాల స్టాక్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. నారాయణపురం కాలేజీలో నాడు నేడు పనుల ప్రగతిని పరిశీలించి అడిగి తెలుసుకున్నారు. తాడేపల్లిగూడెంలో జిల్లా విద్యాశాఖాధికారి ఆర్‌వీ రమణ, ఏపీసీ శ్యాంసుందర్ తదితరులు పాల్గొన్నారు.


నరసింహం, చినరాముడులకు శ్రీవారి చిత్రపటాలు అందిస్తున్న అధికారి

శ్రీవారి సన్నిధిలో ప్రముఖుల పూజలు

ద్వారకాతిరుమల, మే 13 : చిన వెంకన్న ఆలయాన్ని ఏపీ ల్యాండ్ రెవెన్యూ కమిషనర్ అప్పీల్స్ డాక్టర్ పి.లక్ష్మీనరసింహం కుటుంబ సమేతంగా, రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ ఎం.డి. చినరాముడు కుటుంబ సమేతంగా ఆలయానికి విచ్చేసి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయానికి విచ్చేసిన వారికి ఆలయ అధికారులు, ఘనస్వాగతం పలికారు. తొలుత స్వామి, అమ్మవార్లను దర్శించి ప్రత్యేకపూజలు జరిపారు. అనంతరం వారికి అర్చకులు స్వామివారి శేషవస్త్రాన్ని కప్పి వేదాశీర్వచనాన్ని పలికారు. అధికారులు వారికి శ్రీవారి చిత్రపటాలు, ప్రసాదాలను అందించారు.

అలరించిన జాతీయ స్థాయి నృత్య పోటీలు



తాడేపల్లిగూడెం రూరల్, మే 18: తాడేపల్లిగూడెంలోని బీవీఆర్ కళాకేంద్రం ఆధ్వర్యంలో బీవీఆర్ కన్వెన్షన్ హాలులో జాతీయస్థాయి నృత్య పోటీలు శనివారం ప్రారంభమయ్యాయి. ఈ పోటీలు వారం రోజులపాటు జరుగుతాయని, విజేతలకు బహుమతులు అందిస్తామని కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా భరతనాట్యం, కూచిపూడి, జానపదం, నృత్యపోటీలు అలరించాయి. సుమారు 200 మంది కళాకారులు నృత్యపోటీల్లో పాల్గొన్నారు. ఈ పోటీలకు బీవీఆర్ కళాకేంద్రం వ్యవస్థాపకులు బుద్దాల వెంకటరామారావు ఆధ్వర్యంలో జరిగాయి. సభ్యులు పీటీ వెంకన్న, దాసరి కాశీవిశ్వనాథం, కొప్పిశెట్టి రమణయ్య తదితరులు పర్యవేక్షించారు.

ఆకట్టుకున్న నాటిక ప్రదర్శనలు


'ఓ మనిషి కావాలి' నాటికలో కళాకారుల ప్రదర్శన

యలమంచిలి, మే 18: కొంతేరు గ్రామంలో యూత్ క్లబ్ నాటక పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 42వ అఖిల భారతస్థాయి నాటిక పోటీల్లో రెండోరోజు శనివారం ప్రదర్శించిన 'ఓ మనిషి కావాలి', 'మలి సంధ్య', 'క్షేత్రం' నాటికలు ఆకట్టుకున్నాయి. ఒక మనిషి మరో మనిషికి సహాయకారిగా ఉండి, ఒంటరితనం వేధించి బాధించకుండా మధురానుభూతుల్ని ఒంటరులైన వృద్ధులకు అందించే మానవత్వం ఉన్న మనుషుల కథాంశంతో 'ఓ మనిషి కావాలి' నాటిక ప్రదర్శించారు. మలిసంధ్య నాటికలో ఒకరు తోడు లేకపోయినా మరొకరు ఎలా జీవించాలో తన భర్తకు, భార్య తెలిపిన విధానం వీక్షకులను ఆకట్టుకుంది. ఆడపిల్లలను బ్రతకనిద్దాం.. బతికించుకుందాం అనే కథాంశంతో 'క్షేత్రం' ప్రదర్శించారు. యూత్ క్లబ్ నాటక పరిషత్ అధ్యక్ష, కార్యదర్శులు అంబటి మురళీకృష్ణ, గంటా ముత్యాలరావు, కార్యవర్గ సభ్యులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

రోజురోజుకూ రద్దవుతున్న పలు రైళ్లు

రైళ్లకు రెడ్ సిగ్నల్





» ట్రాఫిక్ బాక్సులు, సిగ్నల్ సిస్టమ్ పనులతో కొన్ని రద్దు, మరికొన్ని దారి మళ్లింపు
» రైలు పట్టాల సామర్థ్యం 130 నుంచి 160 కిలో మీటర్లకు పెంపు
» మూడో రైల్వే ట్రాక్ పనులు ఎప్పుడో ?
» దూర ప్రయాణాలకు రోడ్డు మార్గమే దిక్కు

సమయపాలన ప్రయాణానికి కచ్చితంగా అధికశాతం మంది రైలు మార్గాన్నే ఇష్టపడుతుంటారు. సూచించిన సమయానికి రైలు వస్తుందని నానుడి ఉంది. రోడ్డు మార్గం కంటే రైలు మార్గమే సుఖవంతంగా ఉంటుందని ఖర్చు తక్కువని భావిస్తూ పేదవారి నుంచి ధనవంతుల వరకు ఆసక్తి చూపిస్తుంటారు. వారి స్తోమతను బట్టి జనరల్ భోగీ, స్లీపర్ కోచ్, థర్డ్‌క్లాస్ ఏసీ, సెకండ్ క్లాస్ ఏసీలో ప్రయాణాన్ని కొనసాగించువచ్చు. మరికొన్ని రైళ్ళలో చైర్‌కారు, ఏసీ చైర్‌కార్, జనరల్ కోచ్‌లు ఉంటాయి. వీటిలో కూడా ప్రయాణాన్ని కొనసాగించవచ్చు. అయితే ఇటీవల ట్రాఫిక్ బాక్సులు, సిగ్నల్ సిస్టమ్ పనులతో దశలవారీగా రైళ్లను రద్దు చేయడంతో ఏలూరు జిల్లాలోని ప్రయాణికులకు ఇబ్బందులు తప్పడం లేదు. మరో ఏడాది పాటు రైళ్ల రద్దు ఉండవచ్చని రైల్వే అధికారుల సూచనలతో మరిన్ని ఇబ్బందులు తప్పేలా లేవు. ఏడాది తరువాతైనా కచ్చితమైన రైలు ప్రయాణానికి ఇబ్బందులు లేకుండా ఉంటే శుభ పరిణామంగా భావించాలి.

- ఏలూరు క్రైం

సాధారణంగా దూర ప్రయాణాలైనా.. దగ్గర ప్రయాణాలు చేయాలన్న ఎక్కువ శాతం మంది రైలు ప్రయాణానికి మక్కువ చూపిస్తారు. ఏలూరు జిల్లా ప్రజలకు ఎక్స్‌ప్రెస్ రైలు ఆగే రైల్వేస్టేషన్ ఒక్క ఏలూరులోనే ఉంది. జిల్లాలో పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల దర్శించాలంటే ఎంతటి దూరం నుంచి వచ్చిన వారైనా ఏలూరు రైల్వేస్టేషన్‌లో దిగి తమ ప్రయాణాన్ని కొనసాగించుకోవాలి. కొన్ని భీమడోలు స్టేషన్లలో ఆగుతున్నాయి. గతంలో గ్రామాల్లో ఉన్న రైల్వే స్టేషన్లను క్రమేపీ మూసివేశారు. ప్రస్తుతం ఏలూరు జిల్లా ప్రజలకు నగరంలో ఉన్న పెద్ద రైల్వేస్టేషనే ప్రయాణాలు కొనసాగించడానికి అనువుగా ఉంది. రోజుకు 130 నుంచి 140 రైళ్ల రాకపోకలు సాగిస్తూ ఉంటాయి. ఈ రైళ్ళల్లో రోజుకు పది వేల నుంచి 15 వేల మంది వరకూ రాకపోకలు సాగిస్తూ ఉంటారు. రైల్వే స్టేషన్లు, రైల్వే లైన్లు ఆధునికీకరణ పనులు రెండేళ్ళ నుంచి రాష్ట్రంలో చేపట్టారు. దీనిలో భాగంగా గత ఏడాది నుంచి విజయవాడ డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో ఈ పనులు చేస్తున్నారు. ముఖ్యంగా మూడో ట్రాక్‌లైన్ కూడా దక్షిణ మధ్య రైల్వే విభాగం చేపట్టింది. ఇప్పటికే విజయవాడ- గూడూరు, వరంగల్ - ఖాజీపేట వంటి మార్గాల్లో మూడో లైను పనులు పూర్తి చేశారు.

మూడో ట్రాక్ లైన్ నిర్మాణానికి సర్వే..

ప్రస్తుతం విజయవాడ నుంచి విశాఖపట్టణానికి మూడో ట్రాక్ లైను నిర్మాణానికి సర్వే నిర్వహించారు. ఏలూరు నగరానికి సమీపంలోని వట్లూరు నుంచి అమ్మపాలెం, కొప్పాక, సోమవరప్పాడు మీదుగా దెందులూరు దాటిన తరువాత మూడో లైను గూడ్స్ రైళ్ల వెళ్లే మార్గంగా నిర్మించడానికి సర్వే చేశారు. ఏలూరు రైల్వే స్టేషన్ మీదుగా ప్రయాణికుల రైళ్ళు మాత్రమే వెళ్లేవిధంగా ప్రణాళిక చేశారు. మూడు వేల కోట్ల రూపాయల నిధులను కేటాయిస్తామని అప్పట్లో అధికారులు ప్రకటించారు. సర్వే తరువాత ఈ పనులు ఏమి జరిగాయో ఎవరికీ తెలియని పరిస్థితిలో ఆగిపోయాయి. ప్రస్తుతం మూడో లైనుకు సంబంధించి ట్రాఫిక్ బాక్సులను విజయవాడ నుంచి సమకూర్చుకుంటూ వస్తున్నారు. ప్రస్తుతం గన్నవరం-నూజివీడు మార్గమధ్యలో పనులను కొనసాగిస్తున్నారు. ఆ పనులు ఈనెలాఖరు వరకూ సాగనున్నాయి.

ట్రాక్ పనులు ఎప్పుడో ?

జిల్లాలో మూడో ట్రాక్ లైను నిర్మాణ పనులు ఎప్పుడు మొదలు పెడతారో తెలియని పరిస్థితి. ప్రస్తుతం ఉన్న రైల్వే ట్రాక్ పక్కనే విశాఖపట్టణం నుంచి విజయవాడ వరకు రోడ్డు మార్గం నిర్మాణానికి గతంలో సర్వే చేశారు. ఈ మార్గాన్ని రైల్వేకు సంబంధించిన వాహనాలు, అత్యవసర సమయాల్లో రైల్వే అంబులెన్సులు వినియోగించడం ఏదైనా మార్గమధ్యలో రైలు ప్రమాదం జరిగినా ప్రయాణికులను త్వరితగతిన చేరవేయడానికి ఈరోడ్డు మార్గం ఉపయోగపడుతుందని 2015 గోదావరి పుష్కరాలు సమయంలో రైల్వే అధికారులు ప్రకటించారు. ఈ పనులు ఎక్కడా ప్రారంభించిన దాఖలాలు కానరాలేదు. ఏది ఏమైనా ప్రస్తుతం జిల్లా ప్రజలు రోడ్డు మార్గాన్నే ఆశ్రయించాల్సిన పరిస్థితులు స్పష్టంగా కనిపిస్తున్నాయి.

మరికొద్ది నెలల్లో సిగ్నల్, ట్రాఫిక్ బాక్సు పనులు

ఏలూరు జిల్లాలో మరి కొద్దినెలల్లో సిగ్నల్ సిస్టమ్, ఆటోమేటిక్ ట్రాకింగ్ సిస్టమ్ ట్రాఫిక్ బాక్సులు పనులను కొనసాగించనున్నారు. ఇప్పటి వరకు వంద కిలోమీటర్ల వేగం వెళ్లే కెపాసిటీ ఉన్న రైలు పట్టాలను 130 కిలోమీటర్ల వేగం ప్రయాణానికి పెంచారు. వీటిని మళ్ళీ ఇప్పుడు 160 కిలోమీటర్ల వేగంతో రైలు ప్రయాణించడానికి ట్రాక్‌లను మార్పులు చేర్పులు చేస్తున్నారు. ఇప్పటికే గన్నవరం నుంచి విజయవాడ వరకు ఈ పనులన్నీ పూర్తి చేశారు. ఈ నెలాఖరుకు ఏలూరు మీదుగా ట్రాక్ పనులు నిర్వహిస్తారని సమాచారం. విజయవాడ, విశాఖపట్టణం వెళ్ళే మార్గంలో ట్రాఫిక్ బాక్సుల ఏర్పాటు అనంతరం విశాఖపట్టణం నుంచి విజయవాడ వెళ్లే మార్గానికి ట్రాఫిక్ బాక్సులను, సిగ్నల్ ఆధునికీకరణ పనులను చేపట్టనున్నారు. ఈ మార్గాల్లో గత ఏడాది నుంచి ప్రయాణించే అనేక రైళ్లను రద్దు చేసేశారు. ప్రస్తుతం ఏలూరు మీదుగా 84 రైళ్ళు అటు, 84 రైళ్ళు ఇటు రోజుకు వెళ్తున్నాయి. వీటిలో కూడా కొన్నింటిని కొద్ది రోజుల్లోనే రద్దు చేయనున్నారు. రాయగడ ఎక్స్‌ప్రెస్‌ను పూర్తిగా రద్దు చేశారు. సింహాద్రి రైలును కూడా పూర్తిగా శనివారం నుంచి రద్దు చేశారు. ఏలూరు మీదుగా వెళ్లే కోణార్క్, ఏపీ ఎక్స్‌ప్రెస్ రైళ్ళను పూర్తిగా దారి మళ్ళించి నిడదవోలు, భీమవరం జంక్షన్, కైకలూరు, గుడివాడ మీదుగా విజయవాడకు అటు ఇటు పంపిస్తున్నారు. ఇక ఈ రైళ్ళను జిల్లా ప్రజలు మర్చిపోవాల్సిందే అన్న రీతిలో ఉండిపోయింది. ప్రయాణికుల రద్దీ మేరకు వేసవి ప్రత్యేక రైళ్ళను పెంచుతున్నారు.

వరుడైన చిన వెంకన్న

» ద్వారకాతిరుమలలో వైశాఖ బ్రహ్మోత్సవాలు ప్రారంభం


మహావిష్ణువు అలంకరణలో శ్రీవారు

ద్వారకాతిరుమల, మే18: ద్వారకాతిరుమల శ్రీవారి వైశాఖ మాస దివ్య బ్రహ్మోత్సవాలు శనివారం నుంచి వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈనెల 25వ తేదీ వరకు ఉత్సవాలు జరుగుతాయని ఈవో వేండ్ర త్రినాథరావు తెలిపారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీవారి ఆలయ నిత్యకల్యాణ మండప ఆవరణలో విశేష అలంకరణలో అలివేలు మంగ, ఆండాళ్ అమ్మవార్లు కొలువుతీరగా.. నడుమ ఉన్న చిన్నతిరుమలేశుడు పెండ్లి కుమారునిగా ముస్తాబయ్యారు. ఉభయదేవేరులు పెండ్లి కుమార్తెలయ్యారు. ఉదయం ఏర్పాటు చేసిన సువర్ణ సింహాసనంపై స్వామి, అమ్మవార్ల కల్యాణమూర్తులను ఉంచి ఆలయ అర్చకులు హారతులిచ్చి ఈ తంతును నిర్వహించారు. ఈవో త్రినాథరావు ఆద్యంతం పాల్గొని అర్చకులు, పండితులకు దీక్షా వస్త్రాలను అందచేసి అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలను స్వీకరించారు.

శ్రీభూసమేత మహావిష్ణువుగా శ్రీవారు

ఆదిశేషుని పడగన శ్రీభూసమేత మహావిష్ణువు అలంకరణలో శ్రీవారు ఆలయ ప్రాంగణములో భక్తజనులకు దర్శనమిచ్చారు. వైశాఖ మాస బ్రహ్మోత్సవాల్లో భాగంగా రోజుకో అలంకరణలో చినవెంకన్న సాక్షాత్కరిస్తారు.

గజ వాహనంపై శ్రీవారి రాజసం..


గజవాహనంపై స్వామి, అమ్మవార్ల ఊరేగింపు

గజవాహనంపై ఉభయదేవేరులతో కొలువుతీరిన చిన వెంకన్నస్వామి క్షేత్రపురవీధుల్లో భక్తులకు దర్శనమిచ్చారు. బ్రహ్మోత్సవాల వాహనసేవల్లో భాగంగా తొలిరోజు శ్రీవారు, అమ్మవార్లు గజవాహనాన్ని అధిరోహించి తిరువీధుల్లో భక్తులను అభయహస్తాన్ని అందించారు. తొలుత ఆలయంలో స్వామి, అమ్మవార్లను గజవాహనంపై ఉంచి అలంకరించి మేళతాళాలు, మంగళవాయిద్యాలు నడుమ అట్టహాసంగా గ్రామంలో ఊరేగించారు.

భక్తులు ఫుల్.. సౌకర్యాలు నిల్

» ఎండ తీవ్రతతో వృద్ధులు, మహిళలకు ఇబ్బందులు


శ్రీవారి దర్శనార్థం ఎండలో బారులు తీరిన భక్తులు

చినవెంకన్న ఆలయం శనివారం భక్తజన సంద్రమైంది. శ్రీవారికి ప్రీతికరమైన రోజు కావడంతో పాటు బ్రహ్మోత్సవాల ప్రారంభం రోజవడం వల్ల ఆలయానికి భక్తులు పోటెత్తారు. వేలాదిగా వచ్చిన భక్తులకు సౌకర్యాలు కల్పించడంలో దేవస్థానం విఫలమైంది. శ్రీవారి దర్శనం క్యూకాంప్లెక్స్‌లోని ఐదు కంపార్ట్‌మెంట్‌లు నిండిపోయాయి. దాదాపు 30 వేల మంది వరకు యాత్రికులు రావడంతో క్యూకాంప్లెక్స్ ప్రాంతం నుంచి జంటగోపురాల ప్రాంతం వరకు బారులు తీరారు. శనివారం ఉదయం నుంచి భానుడు ఉగ్రరూపం దాల్చడంతో విలవిల్లాడారు. చంటిపిల్లలతో మహిళలు, వృద్ధులు గంటల తరబడి ఎండలో నిలబడాల్సి వచ్చింది. కనీసం మంచినీటి సౌకర్యం కల్పించలేదని భక్తులు ఆవేదన చెందారు. తాత్కాలిక టెంట్లు, చలువ పందిళ్లు వంటివి ఏర్పాటు చేయలేదని వాపోయారు. అధికారుల తీరుపై మండిపడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.




వెంకన్న ఆలయంలో విద్యుత్ వెలుగులు, వేంకటేశ్వరస్వామి వారు

కాళ్లకూరు వెంకన్న తిరుకల్యాణోత్సవాలు ప్రారంభం

కాళ్ల(ఉండి), మే 18: కాళ్లకూరులో వేంకటేశ్వరస్వామి ఆలయ వార్షిక కల్యాణ మహోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. గ్రామంలో స్వయంభూ వేంకటేశ్వరస్వామి సప్తాహ్నిక వార్షిక తిరుకల్యాణ మహోత్సవాలకు భక్తులు, మహిళలు స్వామి సన్నిధికి విచ్చేసి ప్రత్యేక పూజలను నిర్వహించి ప్రసాదాలను స్వీకరించారు. ధ్వజారోహణ సందర్భంగా సంతానం లేని దంపతులు స్వామివారి గరుడ పొంగిలి విశేష ప్రసాదాన్ని స్వీకరించారు. ఆలయం ఎదురుగా రాష్ట్రీయ రహదారికి ఏర్పాటు చేసిన విద్యుత్ అలంకరణ ఆకట్టుకుంది. భక్తులకు కావాల్సిన ఏర్పాట్లను ఆలయ ఈవో ఎం.అరుణకుమార్, దేవస్థానం సిబ్బంది గ్రామస్థులు పర్యవేక్షించారు.

పెండ్లికుమారుడిగా అలంకరణ.. నేటి సాయంత్రం కల్యాణం

కల్యాణోత్సవాల్లో భాగంగా వైశాఖ శుద్ధ ఏకాదశి పురస్కరించుకుని వేంకటేశ్వరస్వామిని పెండ్లి కుమారునిగా అలంకరించారు. స్వామి, అమ్మవార్లకు వేద పండితులచే విశేష అర్చనలు, సాయంత్రం స్వామికి ఎదుర్కోలు సన్నాహం నిర్వహించారు. ఆదివారం సాయంత్రం గ్రామోత్సవం నిర్వహించి రాత్రి 7-30 గంటలకు కల్యాణం నిర్వహిస్తామని ఈవో అరుణకుమార్ తెలిపారు.

జై వాసవీ మాత

» వైభవంగా వాసవీ మాత జయంతి వేడుకలు

పెనుగొండ, మే 18: జై వాసవి, జైజై వాసవాంబయ నమః నామస్మరణతో శనివారం పెనుగొండ మార్మోగింది. ఆర్యవైశ్యుల ఇలవేల్పు వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి సందర్భంగా పెనుగొండలోని మూల విరాట్ నగరేశ్వర మహిషాసుర మర్దని, వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయం, వాసవి శాంతి థామ్‌లలో భక్తులు కిటకిటలాడారు. ఉదయం నుంచి పెనుగొండలోని రామాలయం నుంచి ఆలయం వరకు 102 కలశాలతో వాసవీ మాతను వెండి పల్లకిపై ఊరేగింపుగా తీసుకు వచ్చారు. అనంతరం ఆలయంలోని మూల విరాట్ వాసవీ మాతకు వేద పండితుల ఆధ్వర్యంలో అభిషేకాలు, పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో కొద్దిమంది వాసవీ మాలధారులు గణపతి హోమం, వాసవి హోమాలు నిర్వహించి ఇరుముడులు సమర్పించారు. సాయంత్రం టీటీడీ దాస సాహిత్య ప్రాజెక్టుకు చెందిన బోడపాటి రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో వంద మంది హరే శ్రీనివాస భజన మండలి వారు కోలాటం, గరుడాద్రి శేషాద్రి, శేషాద్రి జోలు బృందం, దాసా సాహిత్య ప్రాజెక్టుకు చెందిన ప్రసాద్ గరగల బృందం ద్వారా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. పెనుగొండ వాసవి యువజన సంఘం ఆధ్వర్యంలో వెండి రథంపై అమ్మవారి గ్రామోత్సవం నిర్వహించారు. ఈవో రామ పెద్దింట్లురావు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

పెనుగొండ వాసవీ శాంతి థామ్‌లో...

అఖిల భారత వాసవీ పెనుగొండ ట్రస్టు ఆధ్వర్యంలో వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో అమ్మవారి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పెనుగొండ క్షేత్ర పీఠాధిపతి కృష్ణానందపురి స్వామీజీ పర్యవేక్షణలో ప్రధాన అర్చకుడు కృష్ణమణికంఠ మరకత వాసవీ మాతకు అభిషేకాలు నిర్వహించారు. భజనలు, దీపోత్సవాలు కన్నుల పండుగగా నిర్వహించారు.


పొర్లు దండాలతో భక్తిని చాటుకుంటున్న భక్తుడు


పెనుగొండలో 102 కలశాలతో గ్రామోత్సవం

క్రైం కార్నర్

టైర్ పేలి ఆటోను ఢీకొన్న పెట్రోల్ ట్యాంకర్

» ఐదుగురికి తీవ్ర గాయాలు
» ట్యాంకర్ బోల్తాతో లీకైన పెట్రోల్, డీజిల్
» అప్రమత్తమైన అగ్నిమాపక, పోలీస్ శాఖలు
» తప్పిన ముప్పు.. ఊపిరి పీల్చుకున్న స్థానికులు




ఆటోని ఢీకొట్టిన ట్యాంకర్.. (ఇన్‌సెట్‌లో) 108 వాహనంలో క్షతగాత్రులను ఆసుపత్రికి తరలిస్తున్న సిబ్బంది

నూజివీడు టౌన్, మే 18: పెట్రోల్ ట్యాంకర్ టైర్ పేలి ట్యాంకర్, ఆటోను ఢీకొనడంతో ఐదుగురికి తీవ్ర గాయాలైన ఘటన నూజివీడు మండలం మీర్జాపురం వద్ద చోటుచేసుకుంది. నూజివీడు నుంచి ఏలూరు వెళుతున్న పెట్రోల్ ట్యాంకర్ మీర్జాపురం వద్ద ముందు భాగంలోని ఎడమ టైర్ పేలి పోవడంతో ట్యాంకర్ అదుపుతప్పి హనుమాన్ జంక్షన్ నుంచి నూజివీడు వస్తున్న ఆటోను ఢీ కొంది. ఈ ఘటనలో ఆటోలో ప్రయాణిస్తున్న విశాఖ పట్నం గాంధీనగర్‌కు చెందిన కురందాస్ గోవింద్, కురందాస్ ఆదిలక్ష్మి, కురందాస్ రత్నం, అరసా ప్రసాద్‌తో పాటు తణుకు మండలం పైడిపర్రుకు చెందిన దూళ్ళ నాగపెద్దిరాజు తీవ్రంగా గాయపడ్డారు. దీంతో 108 సిబ్బంది క్షతగాత్రులను నూజివీడు ఏరియా ఆసుపత్రికి తరలించి మెరుగైన చికిత్స నిమిత్తం విజయవాడకు తరలించారు. కాగా పెట్రోల్ ట్యాంకర్, ఆటోను ఢీకొన్న అనంతరం పల్టీ కొట్టడంతో ట్యాంకర్ నుంచి పెట్రోల్, డీజిల్ లీకవడంతో సంఘటనా స్థలంలో తీవ్ర ఆందోళన నెలకొంది. ఎటువంటి ప్రమాదం జరుగుతుందో తెలియని పరిస్థితుల్లో నూజివీడు అగ్నిమాపక సిబ్బంది, పోలీస్ శాఖ ఘటనా స్థలానికి చేరుకుని ముందు జాగ్రత్త చర్యలు చేపట్టారు. దీంతో చుట్టుపక్కల వారు ఊపిరి పీల్చుకున్నారు.


ఎస్‌ఐపై చీటింగ్ కేసు నమోదు

ఏలూరు క్రైం, మే 18 : కోర్టు ఆదేశాల మేరకు జిల్లాలో గతంలో పనిచేసిన ఒక ఎస్‌ఐపై ఏలూరు త్రీ టౌన్ పోలీస్ స్టేషన్‌లో చీటింగ్ కేసు నమోదైంది. సత్రంపాడునకు ఔటుపల్లి సీతయ్య 2021 నవంబరు 20వ తేదీన ఏలూరు పాతబస్టాండ్ సమీపంలో ఓ హోటల్‌కు వెళ్లగా హోటల్ నిర్వాహకులతో వివాదం జరిగింది. దీంతో వారిపై సీతయ్య ఏలూరు టూటౌన్ పోలీస్ స్టేషన్‌కు ఫిర్యాదు చేశారు. తానిచ్చిన ఫిర్యాదు ప్రకారం కేసు నమోదు చేయకుండా తన సంతకాన్ని ఫోర్జరీ చేసి ఐపీసీ శిక్షా కాలాన్ని తగ్గించే సెక్షన్లను వినియోగించారని ఈ నేరానికి అప్పటి టూటౌన్ ఎస్‌ఐగా పనిచేస్తున్న ఎన్‌ఆర్ కిషోర్‌బాబు పాల్పడ్డారంటూ బాధితుడు ఏలూరులో కోర్టును ఆశ్రయించి ఎస్‌ఐపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. కోర్టు ఆదేశాల మేరకు ఏలూరు త్రీ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఎస్‌ఐపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

యువతిని మోసగించిన యువకుడు

» కుటుంబ సభ్యులపై కేసు నమోదు

పాలకోడేరు, మే 18 : ప్రేమిస్తున్నానని వెంటపడి మాయ మాటలు చెప్పి పెళ్లి చేసుకుంటానని మోసగించిన యువకుడితోపాటు, కుటుంబసభ్యులపై కేసు నమోదు చేశామని పాలకోడేరు ఎస్‌ఐ నాళం శ్రీనివాసరావు తెలిపారు. మండలంలో ని ఓ గ్రామానికి చెందిన యువతిని అదే గ్రామానికి చెందిన పెర్తక ఆనందరాజు కుమారుడు కార్తీక్ రెండేళ్లుగా ఆమెను ప్రేమిస్తున్నానంటూ మోసగించాడు. ఈవిషయం పెద్దల సమక్షంలో పెట్టగా పెళ్ళి చేసుకుంటానని చెప్పి మోసగించడంతో యువతి ఫిర్యాదు మేరకు కార్తీక్‌తోపాటు తండ్రి ఆనందరాజు, సోదరుడు ఇజ్రాయిల్‌రాజుపై కేసు నమోదు చేశామని ఎస్‌ఐ తెలిపారు.


చెట్లను నరికి కాల్చి మోదులుగా మారుస్తున్న దృశ్యం
సాగుకు అనుకూలంగా మార్చిన అటవీ భూమి

ఆక్రమణలో అటవీ భూములు

» ఇప్పటికే సాగు చేస్తున్న వారికి నోటీసులు జారీ
» క్షేత్రస్థాయి పరిశీలనలో సబ్ డీఎఫ్‌వో వెంకటసుబ్బయ్య

కుక్కునూరు, మే 18: కుక్కునూరు మండలం అమరవరం అటవీ రేంజ్ పరిధిలో వందలాది ఎకరాల అటవీభూమి ఆక్రమణకు గురవుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. శ్రీధరబీట్ పరిధిలో సుమారు 1020 హెక్టార్ల ఎకరాల్లో అటవీ భూమి ఉండగా అందులో దాదాపు 800-1000 ఎకరాల మేర అక్రమణకు గురైనట్లు సమాచారం. చెట్లను నరికి ఆచెట్టు మోదులను కాల్చి వేస్తూ ఆ భూమిని చదును చేస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. కొండపల్లి బీట్ పరిధిలో కూడా ఇటీవల కొదరు గిరిజనేతరులు అటవీభూములపై కన్నేసి ఆక్రమణలకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. రాత్రికి రాత్రే ఎక్సవేటర్లు, డోజర్లు ఉపయోగించి భూమిని చదును చేస్తూ వ్యవసాయ భూమిగా మారుస్తున్నారు. ఈ క్రమంలో అటవీ భూములు అన్యాక్రాంతం అవుతున్నట్లు ఫిర్యాదులు రావడంతో శనివారం ఏలూరు సబ్ డీఎఫ్‌వో వెంకటసుబ్బయ్య క్షేత్రస్థాయిలో వెళ్లి పరిశీలించారు. పదేళ్ల క్రితమే కొందరు ఈ భూములు ఆక్రమించి సాగు చేస్తున్నట్టు తెలుస్తుంది. ఈ క్రమంలో అటవీశాఖ సిబ్బంది సాగు చేస్తున్న వారికి నోటీసులు జారీ చేసినట్టు సమాచారం. ఆ భూముల సాగుకి సంబంధించి వారి దగ్గర ఆధారాలు ఉంటే సరి.. లేదంటే ఆ భూములను వెనక్కి తీసుకుని చర్యలు చేపడతామని అటవీ సిబ్బంది చెబుతున్నారు.

తణుకు నియోజకవర్గంలో 82.12 శాతం పోలింగ్

తణుకు, మే 18 : సార్వత్రిక ఎన్నికలలో తణుకు నియోజకవర్గం రికార్డుస్థాయిలో పోలింగ్ నమోదైంది. 2019 ఎన్నికల్లో 80.24 శాతం నమోదు కాగా ఇప్పుడు 82.12 శాతం పోలింగ్ జరిగింది. ఉదయం ప్రారంభమై.. రాత్రి వరకు ఓటర్లు లైన్లలో నిలబడి ఓట్లేశారు.

బూత్ నంబరు	గ్రామం పేరు	మొత్తం ఓట్లు	పోలైన ఓట్లు	పోలింగ్ శాతం	బూత్ నంబరు	గ్రామం పేరు	మొత్తం ఓట్లు	పోలైన ఓట్లు	పోలింగ్ శాతం
1	తిరుపతిపురం	980	912	93.06	118.	అత్తిలి	873	614	70.33
2	తిరుపతిపురం	1101	1000	90.83	119.	అత్తిలి	835	718	81.13
3	శివరపురం	563	525	93.25	120.	అత్తిలి	968	764	78.93
4	వరిఘేడు	1159	1077	92.92	121.	మట్టపర్తిగరువు	866	727	83.93
5	వరిఘేడు	1170	1079	92.22	122.	అత్తిలి	712	551	77.39
6	వరిఘేడు	540	446	82.59	123.	బొంతిరావిపాలెం	1109	960	86.56
7	యర్రనీలిగుంట	529	515	92.13	124.	కె.సముద్రపుగట్టు	867	792	91.35
8	యర్రనీలిగుంట	541	483	89.28	125.	కె.సముద్రపుగట్టు	653	571	87.44
9	దువ్వ	1101	991	90.01	126.	ఉరదాళ్ళపాలెం	1294	1135	87.71
10	దువ్వ	1342	1077	80.25	127.	ఉరదాళ్ళపాలెం	1113	1016	91.28
11	దువ్వ	1312	1124	85.67	128	పాలూరు	1197	1052	87.89
12	దువ్వ	1207	989	81.94	129.	పాలూరు	527	470	89.18
13	దువ్వ	1270	1109	87.32	130.	పాలూరు	734	609	82.97
14	దువ్వ	828	726	87.68	131.	కొమ్మర	589	521	88.46
15	దువ్వ	994	888	89.31	132.	కొమ్మర	965	777	80.52
16	దువ్వ	1130	972	86.02	133.	కొమ్మర	644	508	78.88
17	దువ్వ	957	813	84.95	134.	ఈడూరు	1177	1033	87.77
18	దువ్వ	1130	972	86.02	135.	ఈడూరు	842	680	80.76
19	ముద్దాపురం	1155	1005	87.01	136.	కంచుమర్రు	956	808	84.52
20	ముద్దాపురం	1146	1038	90.58	137.	కంచుమర్రు	701	597	85.16
21	కోనాల	983	909	92.47	138.	స్కిన్నెరపురం	1023	883	86.31
22	కోనాల	606	547	90.26	139.	స్కిన్నెరపురం	621	537	86.47
23	తేతలి	1020	826	80.98	140.	ఉనికిలి	1100	883	80.27
24	తేతలి	1075	899	83.66	141.	ఉనికిలి	1044	880	84.29
25	తేతలి	1209	1077	89.08	142.	లక్ష్మీనారాయణపురం	1154	1034	89.60
26	తేతలి	1366	1194	87.41	143.	లక్ష్మీనారాయణపురం	1105	925	83.71
27	తేతలి	958	819	85.49	144.	ఆరవల్లి	963	798	82.87
28	తేతలి	1204	1040	86.38	145.	ఆరవల్లి	893	699	78.28
29	పైడిపర్రు	975	826	84.62	146.	ఆరవల్లి	1166	907	77.79
30	పైడిపర్రు	870	706	81.16	147.	దంతుపల్లి	681	610	89.57
31	పైడిపర్రు	948	740	78.31	148.	మంచిలి	533	466	87.43
32	పైడిపర్రు	957	779	81.40	149.	మంచిలి	931	726	77.98
33	పైడిపర్రు	1209	1036	85.69	150.	మంచిలి	972	799	82.20
34	పైడిపర్రు	1198	954	79.63	151.	మంచిలి	891	682	76.54
35	పైడిపర్రు	1054	910	86.34	152.	మంచిలి	1062	852	80.23
36	పైడిపర్రు	730	598	81.92	153	పాలి	1053	871	82.72
37	తణుకు	1268	975	76.89	154.	పాలి	854	713	83.49
38	తణుకు	1294	975	78.06	155.	రేలంగి	864	650	75.23
39	తణుకు	1249	975	78.06	156.	రేలంగి	815	713	87.48
40	తణుకు	1261	927	73.51	157.	రేలంగి	1082	935	86.41
41	తణుకు	1302	996	76.50	158.	రేలంగి	818	722	88.26
42	తణుకు	1129	904	80.07	159.	రేలంగి	948	799	84.28
43	తణుకు	762	592	77.69	160.	రేలంగి	982	822	83.71
44	తణుకు	994	789	79.38	161.	రేలంగి	858	673	78.44
45	తణుకు	598	431	72.07	162.	గవర్లపాలెం	638	554	86.83
46	తణుకు	905	694	76.69	163.	రేలంగి	1295	1030	79.54
47	తణుకు	1194	932	78.06	164.	రేలంగి	1239	1039	83.86
48	తణుకు	897	753	83.95	165.	రేలంగి	905	728	80.44
49	తణుకు	994	833	83.93	166.	బొబ్బరాజుపాలెం	658	564	85.71
50	తణుకు	1220	950	77.87	167.	గవర్లపేట	592	549	92.74
51	తణుకు	1100	823	74.82	168.	కావలిపురం	1016	885	87.11
52	తణుకు	1357	1073	78.49	169.	కావలిపురం	1282	1076	83.93
53	తణుకు	1344	990	73.66	170	వేల్పూరు	1196	1060	88.68
54	తణుకు	1381	980	70.96	171.	వేల్పూరు	947	812	85.74
55	తణుకు	1345	940	69.59	172.	వేల్పూరు	1156	1048	88.36
56	తణుకు	1336	1104	82.63	173.	వేల్పూరు	1201	1030	85.76
57	తణుకు	1394	1117	80.13	174.	వేల్పూరు	1118	1003	89.71
58	తణుకు	1227	1015	82.72	175.	వేల్పూరు	1118	979	87.57
59	తణుకు	1146	895	78.10	176.	వేల్పూరు	1258	1029	81.80
60	తణుకు	1171	971	82.92	177.	వేల్పూరు	983	865	88.00
61	తణుకు	1256	979	77.95	178.	వేల్పూరు	1197	1078	90.06
62	తణుకు	973	803	82.53	179.	వేల్పూరు	1204	1070	88.87
63	తణుకు	1187	868	73.13	180	వేల్పూరు	927	758	81.77
64	తణుకు	1083	864	79.78	181.	వేల్పూరు	1178	957	81.24
65	తణుకు	450	370	82.22	182.	వేల్పూరు	937	764	81.54
66	తణుకు	872	642	73.62	183.	వేల్పూరు	1090	874	80.18
67	తణుకు	1298	881	67.87	184.	వేల్పూరు	1391	1144	82.24
68	తణుకు	1312	865	65.93	185	ఎంఎల్‌చెర్వు	1366	1131	82.80
69	తణుకు	1318	936	71.02	186.	వీరభద్రపురం	1188	985	82.91
70	తణుకు	1155	824	71.34	187	వీరభద్రపురం	950	783	82.42
71	తణుకు	1250	862	70.08	188.	కొమరవరం	1205	1080	89.63
72	తణుకు	900	581	64.56	189.	కొమరవరం	986	870	88,24
73	తణుకు	955	557	58.32	190.	కొమరవరం	861	767	89.08
74	తణుకు	1230	862	70.08	191.	గోటేరు	833	745	89.44
75	సజ్జాపురం	951	789	82.97	192.	గోటేరు	997	906	90.97
76	సజ్జాపురం	1098	935	85.15	193.	కె.ఇల్లింద్రపర్రు	962	824	85.65
77	సజ్జాపురం	1110	885	79.73	194	కె.ఇల్లింద్రపర్రు.	660	562	85.15
78	తణుకు	814	580	71.25	195	కె.ఇల్లింద్రపర్రు.	994	844	84.91
79	తణుకు	1131	846	74.80	196	కె.ఇల్లింద్రపర్రు	1205	977	81.08
80	తణుకు	1244	892	71.70	197	తూర్పువిప్పర్రు.	1087	966	88.87
81	తణుకు	1032	793	76.84	198.	తూర్పువిప్పర్రు	1102	991	89.93
82	తణుకు	889	684	76.94	199.	తూర్పువిప్పర్రు	801	702	67.64
83	తణుకు	950	686	72.21	200.	తూర్పువిప్పర్రు	1033	896	86.74
84	తణుకు	1075	881	81.95	201	కె.కుముదువల్లి	1039	944	90.86
85	తణుకు	980	678	69.18	202	కె.కుముదువల్లి	682	598	87.68
86	తణుకు	824	576	69.90	203.	పేకేరు	1116	924	82.80
87	తణుకు	1255	969	77.21	204.	పేకేరు	1014	787	77.61
88	తణుకు	1280	769	60.08	205.	పేకేరు	670	545	81.34
89	తణుకు	1053	713	67.71	206.	పేకేరు	608	524	86.18
90	తణుకు	809	536	66.25	207.	రాపాక	843	721	85.53
91	తణుకు	822	544	66.18	208.	రాపాక	655	569	85.34
92	తణుకు	744	574	77.15	209.	సూరంపూడి	839	753	89.75
93	మండపాక	1364	1161	85.12	210.	సూరంపూడి	572	499	87.24
94	మండపాక	1196	1012	84.62	211.	ఇరగవరం	833	665	79.83
95	మండపాక	1191	1052	99.33	212.	ఇరగవరం	1159	961	82.92
96	మండపాక	1101	967	87.83	213.	ఇరగవరం	961	833	86.68
97	మండపాక	631	525	83.20	214.	ఇరగవరం	948	797	84.07
98	మండపాక	1296	1082	83.49	215	ఇరగవరం	1099	870	79.16
99.	వెంకట్రాయపురం	924	701	75.87	216.	ఎర్రాయిచెర్వు	687	610	99.79
100	వెంకట్రాయపురం	1142	773	67.69	217.	అర్జునుడుపాలెం	1027	906	88.22
101.	వెంకట్రాయపురం	1012	709	70.06	218.	అర్జునుడుపాలెం	1087	878	80.77
102.	వెంకట్రాయపురం	1175	833	70.89	219.	కొత్తపాడు	1271	1088	85.60
103.	గుమ్మంపాడు	778	686	88.17	220.	కంతేరు	1172	928	79.18
104	గుమ్మంపాడు	846	740	87.47	221.	కంతేరు	945	797	84.34
105.	బల్లిపాడు	1197	1072	89.56	222.	పొదలాడ	739	596	80.65
106.	బల్లిపాడు	996	894	89.76	223.	కత్తవపాడు	792	685	86.49
107.	బల్లిపాడు	1251	1108	88.57	224.	కత్తవపాడు	648	572	88.27
108	గోగులమ్మపేట	1080	920	85.19	225.	కాకిలేరు	1193	1036	86.84
109.	రామన్నపేట	1109	882	78.20	226.	కాకిలేరు	819	694	84.74
110.	రామన్నపేట	913	810	88.52	227.	అయినపర్రు	846	725	85.70
111.	అత్తిలి	1105	842	76.20	228.	అయినపర్రు	793	678	85.50
112.	అత్తిలి	1320	1119	84.77	229.	ఓగిడి	836	689	82.42
113.	అత్తిలి	1309	1049	80.14	230.	ఓగిడి	540	445	82.41
114.	అత్తిలి	1048	835	79.68	231.	అయితంపూడి	1079	894	82.85
115.	అత్తిలి	1001	856	85.51	232.	ఏలేటిపాడు	925	759	82.05
116.	అత్తిలి	1056	871	82.48	233.	ఏలేటిపాడు, ఖండ్రిక	926	731	78.94
117.	అత్తిలి	796	625	76.52					

ఒకటిన హిందూ సంఘాల బైక్ ర్యాలీ

పాలకొల్లు అర్బన్, మే 18 : హనుమాన్ జయంతి సందర్భంగా జూన్ 1వ తేదీన పాలకొల్లు మండలం పెదమామిడిపల్లి నుంచి శివదేవుని చిక్కాల వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహిస్తున్నట్టు వీహెచ్‌పీ జిల్లా నాయకురాలు ఎం.సునీత తెలిపారు. జై హనుమాన్ నినాదాలతో హిందూ సంఘాలు అన్ని ఈబైక్ ర్యాలీలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.



ఆకివీడు, భీమవరంలలో వాసవీ మాతకు అలంకరణ.. భీమవరంలో కుంకుమ పూజలు

వైభవంగా వాసవీ మాత జయంతి వేడుకలు

గణపవరం, మే 18: శ్రీవాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి వేడుకలు వైభవంగా నిర్వహించారు. శనివారం గణపవరంలోని కన్యకాపరమేశ్వరి వర్తక సంఘ భవనంలో వాసవీ మాతకు ఆర్యవైశ్య మహిళలు కుంకుమార్చనలు, పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

ఆకివీడు: అమ్మలగన్న అమ్మ వాసవీ కన్యకా పరమేశ్వరి అని ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు గొంట్లా గణపతి అన్నారు. వాసవీ మాత జయంతి సందర్భంగా శనివారం స్థానిక ఆర్యవైశ్య కళ్యాణమందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆర్యవైశ్య మహిళలు కుంకుమ పూజలుతో పాటు ముత్తైదువులు, భక్తులు సమర్పించిన సారెతో గ్రామోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో సంఘం కార్యదర్శి సన్నిధి వెంకటేశ్వరరావు, కోశాధికారి గుర్రం ఈశ్వరరావు పాల్గొన్నారు.

భీమవరం టౌన్: ఆర్యవైశ్య వర్తక సంఘం భవనంలో వాసవీ మాతకు వైభవంగా వేడుకలు నిర్వహించారు. అమ్మవారికి అభిషేకాలు నిర్వహించారు. అనంతరం నంబూరులోని శ్రీ కాళీ వనాశ్రమ పీఠాధిపతి చంద్రకాళీ ప్రసాదమాతాజీ పర్యవేక్షణలో ఆర్యవైశ్య సువాసినీలతో అమ్మ వారికి కుంకుమ పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మ వారికి ప్రత్యేకంగా అలంకారం చేశారు. ఆర్యవైశ్యవర్తక సంఘ భవనం అధ్యక్షుడు వబలిశెట్టి వెంకటేశ్వరరావు, కార్యదర్శి తటవర్తి నాగ బదిరీ లక్ష్మీనారాయణ, కురిశేటి సత్యనారాయణమూర్తి(కన్న), మడిపల్లి చంద్రశేఖర్, మండవిజయభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



గణపవరంలో వాసవీమాతకు పూజలు

మొగల్తూరు: ఆర్యవైశ్యుల ఇలవేల్పు వాసవీ కన్యాకాపరమేశ్వరీదేవి జయంతి వేడుకలు మొగల్తూరు ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక కళ్యాణ మండపంలో అమ్మవారిని నిలబెట్టి సామూహిక కుంకుమ పూజలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్న సమారాధన నిర్వహించారు.



నాల్గవ రోజుకు అతిరాత్ర మహాయాగం

భీమవరం టౌన్ మే 18 : డీఎన్ఆర్ కళాశాల క్రీడా ప్రాంగణంలో జరుగుతున్న అతిరాత్ర మహాయాగం నాల్గవ రోజుకు చేరింది. ఈసందర్భంగా రుత్వికులు హోమాలు నిర్వహించారు ఇందులో భాగంగా శివలింగానికి నమక, చమక పారాయణతో అభిషేకాలు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా దేవదాయ ధర్మాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ సుబ్బారావు మా ట్లాడుతూ ప్రపంచవ్యాప్త ంగా ఇటువంటి యాగాలు జరుగుతున్నప్పుడే ప్రపంచం శాంతిపథంలో నడుస్తుందని అన్నారు. అధర్వణ వేద పండి తులు ధూళిపాళ లలిత శాస్త్రి, యజ్ఞకర్త, జంధ్యాల శ్రీనివాస సుబ్రహ్మణ్య శర్మ మాట్లాడుతూ యజ్ఞం వేరు యాగం వేరని యజ్ఞ యాగాలు ఇప్పటివి కావని పురాణ కాలం నుంచి పురాణ పురుషులు అంతా ఈ యజ్ఞాలను నిర్వహిస్తూ వచ్చారని అన్నారు. మహ మహోపాధ్యాయ డాక్టర్ దోర్బల ప్రభాకర శర్మ ప్రవచనం అందరినీ ఆకట్టుకుంది. యజ్ఞ పర్యవేక్షకులు చెరుకువాడ రంగసాయి పాల్గొన్నారు.

కూలీలకు ఉపాధి చూపాలి

ఆచంట, మే 18: ఉపాధి హామీ నిధులు పెంచి అన్ని రకాల పనులను కూలీలతో చేయించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి బి. బలరామ్ అన్నారు. శనివారం సీపీఎం కార్యాలయంలో కార్యకర్తల సమావేశం సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కేతా గోపాలన్ అధ్యక్షతన నిర్వహించారు. వ్యవసాయ కార్మికులకు వరి కోతలు పూర్తయిన తర్వాత పనులు లేక ఖాళీగా ఉంటున్నారని తక్షణమే వారికి ఉపాధి హామీ పనులు చూపాలన్నారు.



ఆచంటలో ధాన్యం రాశులపై బరకాలు కప్పిన దృశ్యం

ఆగని చిరుజల్లులు

ఆచంట,మే 18: వాతావరణం ఇంకా మబ్బులు, మేఘాలతోనే ఉంది. శనివారం కూడా వాతావరణం మేఘాలతో ఉండి తరచూ చిరుజల్లులు పడుతూనే ఉన్నాయి. ఇప్పటికే రోడ్డు మీద ఉన్న ధాన్యాన్ని రైతులు మిల్లులకు తోలుతున్నారు. చిరుజల్లులకు రోడ్డు మీద ఉన్న ధాన్యం తడిచిపోకుండా బరకాలు కప్పుకున్నారు. వాతావరణం కొంత సేపు చిరుజల్లులు, కొంత సేపు పొడిగా ఉండటంతో రైతులు మాసూళ్ళు చేసుకోవడానికి ఇబ్బందులు పడుతున్నారు. రెండు మూడు రోజులుగా వాతావరణం అనుకూలిస్తే మండలంలో మిగిలిన ఉన్న మాసూళ్ళు పూర్తి అయ్యే అవకాశం కనిపిస్తుంది.



కిడ్నీ బాధితుడికి ఆర్థిక సాయం

పెనుగొండ, మే 18: సిద్ధాంతం చెరువుపేటకు చెందిన చిన్న భూషణం కొంత కాలంగా కిడ్నీలు పాడై అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఈ విషయం తెలుసుకున్న అతనితో పాటు చదువుకున్న సిద్ధాంతం జడ్పీ స్కూలు పూర్వ విద్యార్థులు (1990-91 బ్యాచ్) హెల్పింగ్ హ్యాండ్స్ పేరుతో శనివారం అతని ఇంటి వద్దకు వెళ్ళి రూ.51,600 ఆర్థిక సాయం అందజేశారు.



ఆర్డీవో చెన్నయ్యకు వినతిపత్రం ఇస్తున్న పట్నాల రాంపండు

బదిలీ అయిన కమిషనర్‌పై ఫిర్యాదు

తాడేపల్లిగూడెం అర్బన్, మే 18: పట్టణ మున్సిపల్ కమిషనర్‌గా విధులు నిర్వహించిన ఏ.శామ్యుల్‌ను కలెక్టరేట్‌కు బదిలీ చేసినప్పటికి ఇంకా మున్సిపల్ వాహనాన్నే ఉపయోగిస్తున్నారని పట్టణ టీడీపీ అధ్యక్షుడు పట్నాల రాంపండు అన్నారు. మున్సిపల్ వాహనానికి సంబంధించిన డ్రైవర్ రమేష్‌ను, అటెండర్ చలపతిని, పారిశుధ్య వర్కర్లు ఇద్దరిని కూడా ఇంకా తన ఇంటి పనులకు వినియోగించుకుంటున్నారని, దీనిపై తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ శనివారం నియోజకవర్గ రిటైర్నింగ్ అధికారి, ఆర్డీవో చెన్నయ్యకు వినతి పత్రాన్ని అందజేశారు.



ఆర్టీసీ లక్కీడిప్ విజేతలకు బహుమతులు

తాడేపల్లిగూడెం రూరల్, మే 18: తాడేపల్లిగూడెం ఆర్టీసీ డిపో నుంచి ఆచంట, గణపవరం, జంగారెడ్డిగూడెం రూట్లలో ప్రతి 15 రోజులకు నిర్వహించే లక్కీ డిప్‌ను తీసి విజేతలకు శనివారం బహుమతులు అందించారు. ఆర్టీసి డిపో మేనేజర్ వైఎస్ మూర్తి సూచనల మేరకు గ్యారేజ్ ఇన్‌చార్జ్ చిట్టిబాబు విజేతలకు బహుమతులు అందించారు. ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

సమాజాన్ని చైతన్య పరిచేవి కళలే

భీమవరం అర్బన్, మే 18: సమాజాన్ని చైతన్య పరిచేవి కళలేనని, వాటిలో తొలి ప్రాధాన్యం సాంఘిక నాటికలదేనని పలువురు వక్తలు అన్నారు. కళారంజని 13వ వార్షికోత్సవ జాతీయ స్థాయి తెలుగు నాటికల పోటీలు శనివారం భీమవరంలోని సోమేశ్వర జనార్దన స్వామి వార్ల ఆలయ ప్రాంగణంలో ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా నాటక రంగంలో నిష్ణాతులైన కావురి సత్యనారాయణకి ఎస్వీ రంగారావు స్మారక పురస్కారం, కళాతపస్వీ సుబ్బరాజు స్మారక కళాపరిషత్ అధ్యక్షులు కోనేటి సుబ్బరాజుకు యశోభూషణ అవార్డును, జవ్వాది సూర్యారావు స్మారక పురస్కారాన్ని విశాఖపట్నంకు చెందిన ఎస్.డేవిడ్ రాజు, చుక్కన శ్రీ స్మారక పురస్కారంను ఆలపాడుకు చెందిన బాలగోపాల త్రినాధరాజుకి అందజేశారు. ముందుగా అమరావతి ఆర్ట్స్ గుంటూరు వారి అమృత హస్తం నాటికను ప్రదర్శించి అనంతరం సత్కర కార్యక్రమం నిర్వహించారు.



అమృత హస్తం నాటికలో ఒక సన్నివేశం

అనంతరం భద్రం ఫౌండేషన్ విశాఖ వారిచే మట్టి పరిమళం నాటికలను ప్రదర్శించారు. కార్యక్రమంలో కళారంజని నాటక పరిషత్ అధ్యక్షులు జవ్వాది శ్రీనివాస్, సభ్యులు నల్ల వెంకట కృష్ణ నాగేశ్వరరావు, బుద్దాల వెంకట రామారావు, గంధం వెంకట విశ్వేశ్వరరావు, పోలిశెట్టి సత్యనారాయణ, గుండా రామకృష్ణ పాల్గొన్నారు.



భీమవరం, తణుకులలో సబ్ జైళ్ళు తనిఖీ చేస్తున్న న్యాయమూర్తులు జి.సురేశ్‌బాబు, సత్యవతి

సబ్ జైళ్ల తనిఖీ

భీమవరం క్రైం, మే 18 : న్యాయవాదిని పెట్టుకునే ఆర్థిక స్థోమత లేని ముద్దాయిలకు సంస్థ తరుపున ఉచిత న్యాయవాదిని ఏర్పాటు చేస్తామని ప్రిన్సిపల్ సివిల్ జడ్జి, జ్యూడిషియల్ మొదటి తరగతి మేజిస్ట్రేట్ జి.సురేశ్‌బాబు అన్నారు. భీమవరం సబ్‌జైలును శనివారం నాడు న్యాయమూర్తి సురేశ్‌బాబు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ముద్దాయిలతో మాట్లాడి వారి కేసు వివరాలు అడిగి తెలుసుకున్నారు. నేరప్రవృత్తి మానుకోవాలని సూచించారు. ప్రతీ శనివారం ఉచిత న్యాయవాది, వలంటీర్లు జైలును సందర్శిస్తారని, వారి సేవలను వినియోగించుకోవాలని సూచించారు. అనంతరం జైలు పరిసరాలను, వంటశాలను న్యాయమూర్తి పరిశీలించారు.

తణుకు:తణుకు సబ్ జైలును మండల న్యాయసేవల కమిటీ, నాల్గో అదనపు జిల్లా జడ్జి డి. సత్యవతి శనివారం సందర్శించారు. జైలులో ఉన్న ముద్దాయిలు కేసులు, వారికి అందించే ఆహారం గురించి అడిగి తెలుసుకున్నారు. ఏ ఒక్కరూ అన్యాయానికి గురికావద్దన్నారు. న్యాయవాదిని పెట్టుకోలేని వారికి మండల న్యాయసేవల కమిటీ ద్వారా ఉచిత న్యాయవాదిని ఏర్పాటు చేస్తామని చెప్పారు. వారానికి రెండు రోజులు జైలు విజిటింగ్ న్యాయవాది వస్తారని సమస్యలుంటే న్యాయ సహాయం, సలహాలు అందిస్తారని చెప్పారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. న్యాయాధికారి ఏవీ నాగరాజు, ప్యానెల్ న్యాయవాదులు పాల్గొన్నారు.

పాలిటెక్నిక్‌పై ప్రభుత్వానికి చిన్నచూపు

(5వ పేజీ తరువాయి)

సంవత్సరం ప్రారంభం కాలేదు. ఫలితంగా రెండు వేల మంది కౌన్సెలింగ్‌కు వెళితే వారిలో 1,444 మందితోనే సీట్లు భర్తీ అయ్యాయి. ప్రభుత్వ జాప్యం కారణంగా పలువురు విద్యార్థులు డిగ్రీ కోర్సులకు, మరికొందరు ఇతర రాష్ట్రాల్లోని పాలిటెక్నిక్ కళాశాలలకు వెళ్లిపోవడంతో చాలా సీట్లు మిగిలిపోయాయి. ఇది కళాశాలల యాజమాన్యాలకు తీవ్ర నష్టం మిగిల్చింది.

కళాశాలల మూసివేత

జిల్లాలో పదుల సంఖ్యలో పాలిటెక్నిక్ కళాశాలలు ఉండేవి. వాటిలో వీరవాసరం ఎంఆర్‌కే పాలిటెక్నిక్ కళాశాల ఒకటి. ఇందులో పాలిటెక్నిక్ చేసి ఇంజనీరింగ్ పూర్తి చేస్తే ఉద్యోగ అవకాశాలు బాగుంటాయనే లక్ష్యంతో పెద్ద సంఖ్యలో ఇందులో చేరేందుకు ఆసక్తి కనబరిచేవారు. అలాంటి పరిస్థితుల నుంచి విద్యార్థులు లేక ఐదేళ్ల క్రితమే మూతపడింది. మరోవైపు చాలా వరకు ఇంజనీరింగ్ కళాశాలలు మూతపడ్డాయి. వీటిలో సెకండ్ షిఫ్ట్ పాలిటెక్నిక్ కళాశాలలు వాటితోపాటే క్లోజ్ అయ్యాయి. దీంతో ప్రస్తుతం జిల్లాలో ఎనిమిది కళాశాలలు ఉన్నాయి. వీటిలో రెండు, మూడు కళాశాలలు సీట్ల భర్తీ లేక గడ్డు పరిస్థితిని ఎదుర్కొంటున్నాయి.

నిర్వహణ భారమే..

ఇంజనీరింగ్ కళాశాలల్లో 30 శాతం మేనేజ్‌మెంట్ సీట్లు ఉంటాయి. కౌన్సెలింగ్ పూర్తయిన తర్వాత వీటిని ఎక్కువ ఫీజుతో భర్తీ చేసుకుని కళాశాలకు ఆదాయం పెంచుకోవచ్చు. కాని పాలిటెక్నిక్ కళాశాలల నిర్వహణలో ఈ విధానం లేదు. మొత్తం సీట్లన్నీ కౌన్సెలింగ్ ద్వారానే భర్తీ చేయాలి. ప్రభుత్వం నిర్ణయించిన ఫీజు తప్ప అంతకుమించి ఆదాయం రాదు. సీట్లు భర్తీ కాని కళాశాలల్లో విద్యార్థులు చేరే ఆసక్తి చూపించకపోవడం వలన ఆ విధంగాను ఆదాయం రావడం లేదు. దీంతో ప్రైవేటు పాలిటెక్నిక్ కళాశాలల్లో నష్టాల్లోనే నడుస్తున్నట్లు యాజమాన్యాలు చెబుతున్నాయి.

బాబాకు ప్రత్యేక పూజలు



ఆకివీడు, మే 18: కలియుగ దైవం సాయిబాబా అని సాయి గురువు కె.సూర్యనారాయణ అన్నారు. స్థానిక మాదివాడ సాయిదుర్గానగర్‌లోని షిరిడి సాయిబాబా సేవా శ్రమం మందిరం వార్షికోత్సవం శనివారం ప్రారంభమైంది. ప్రత్యేక పూజలు, బాబా హారతి, సాయికోటి నామలిఖిత మహాయజ్ఞం నిర్వహించారు.



పడాలలో బలుసులమ్మకు ప్రత్యేక పూజలు

తాడేపల్లిగూడెం రూరల్, మే 18: తాడేపల్లిగూడెం మండలం పడాల గ్రామ దేవత బలుసులమ్మ జాతర సందర్భంగా శనివారం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భారీ అన్నసమారాధన జరిగింది. ఆదివారం నైవేద్యాల కార్యక్రమం నిర్వహించనున్నట్టు జాతర కమిటీ నిర్వాహకులు తెలిపారు.

స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద పటిష్ట భద్రత

ఆచంట, మే 18: ఆచంట నియోజకవర్గానికి సంబంధించి పోలింగ్ అయిన బ్యాలెట్ యూనిట్స్, కంట్రోల్ యూనిట్స్, పీవీ ప్యాట్స్ భీమవరంలోని సీతా పాలిటెక్నిక్ కళాశాలలో జాగ్రత్తగా భద్రం చేశామని, స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద పటిష్ట భద్రత ఏర్పాటు చేయడం జరిగిందని ఎన్నికల రిటర్నింగ్ అధికారి వి. స్వామి నాయుడు అన్నారు. ఏదైనా సంఘటనపై స్పందించే క్రమంలో ప్రజలు, మీడియా సంయమనం పాటించాలన్నారు. కౌంటింగ్ కేంద్రాలు వద్ద కేంద్ర బలగాలు, పోలీస్‌లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. స్ట్రాంగ్ రూమ్‌వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని అలాగే కౌంటింగ్ ముగిసే వరకు నియోజకవర్గంలో కూడా 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. జూన్ 4 వరకు ఎటువంటి ముందస్తు అనుమతులు లేకుండా రాజకీయ పరమైన సమావేశాలు నిర్వహించడం నిషేధమన్నారు.

స్వర్ణాంధ్ర అధ్యాపకునికి డాక్టరేట్



నరసాపురం రూరల్, మే 18: మండలంలోని స్వర్ణాంధ్ర ఇంజనీరింగ్ కళాశాలలో మెకానికల్ డిపార్ట్‌మెంట్‌లో పని చేస్తున్న అధ్యాపకుడు పత్సమట్ల సత్యనారాయణరాజుకు డాక్టరేట్ లభించింది. ఒరిస్సా గుణుపూర్ గైట్ యూనివర్శిటీలో స్ట్రెంత్ అండ్ థర్మల్ అనాలసిస్ ఆఫ్ శాండ్‌విచ్ పైప్ ఫర్ డీప్ వాటర్ అనే అంశంపై చేసిన పరిశోధనకు గాను డాక్టరేట్ ఇచ్చారు. గైట్ యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఏవీఎస్ఎల్ శర్మ చేతుల మీదుగా డాక్టరేట్‌ను అందుకున్నారు. అయనకు డాక్టరేట్ లభించడం పట్ల కళాశాల చైర్మన్ కేవీ సత్యనారాయణ, కోశాధికారి స్వామి, డైరెక్టర్ శ్రీహరి, ప్రిన్సిపాల్ డాక్టర్ పి.పండరీనాథ్ అభినందించారు.

కొవ్వలి ట్రస్ట్ చైర్మన్‌కు సన్మానం



కొవ్వలి ట్రస్టు చైర్మన్ కొవ్వలి నాయుడుతో పొన్నపల్లి వాసులు

నరసాపురం టౌన్, మే 18: పట్టణంలోని పొన్నపల్లి గ్రామంలో కొంతకాలం క్రితం అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయి రోడ్డున పడ్డ కుటుంబాలకు కొవ్వలి ట్రస్టు అండగా నిలిచింది. తనవంతు సాయంగా ఇల్లు కట్టుకునేందుకు రూ.1.28లక్షల ఆర్థిక సాయాన్ని అందించారు. దీంతో ఇల్లు కట్టుకుని గృహ ప్రవేశం చేశారు. దీన్ని పురస్కరించుకుని ట్రస్టు చైర్మన్ కొవ్వలి నాయుడిని పొన్నపల్లివాసులు ఘనంగా సత్కరించారు.

చిదంబరానికి కాపు సంఘం సత్కారం



నరసాపురం టౌన్, మే 18: పట్టణంలోని చినమామిడిపల్లికి చెందిన కలిగి నీడి చిదంబరం ఏపీ హైకోర్టు బార్ అసోసియేషన్ ఎన్నికల్లో అధ్యక్షులుగా భారీ విజయం సాధించారు. దీన్ని పురస్కరించుకుని నియోజకవర్గ కాపు సంఘం ఆధ్వర్యంలో ఆయన్ను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో కోటిపల్లి సురేష్, కొండేటి కృష్ణ, వన్నెంరెడ్డి శ్రీను, చెన్నా రమేష్,మేడిద రాము, చిట్టూరి కృష్ణ, రెడ్డిం శ్రీను పాల్గొన్నారు.

రక్తదానం ప్రాణదానంతో సమానం



రక్తదానం చేస్తున్న జిల్లా యువత ఉపాధ్యక్షుడు సత్యనారాయణ

ఆకివీడు, మే 18: పశ్చిమగోదావరి జిల్లా చిరంజీవి యువత ఉపాధ్యక్షుడు చిరంజీవి సత్యనారాయణ శనివారం హైదరాబాద్‌లోని చిరంజీవి బ్లడ్ బ్యాంకులో రక్తదానం చేశారు. సత్యనారాయణ మాటాడుతూ తాను ఇప్పటి వరకు 55 సార్లు అనేక చోట్ల రక్తదానం చేశానన్నారు. రక్తదానం ప్రాణదానంతో సమానమన్నారు. మూడు నెలలకొక సారి రక్తదానం చేయడం వలన ఎంతో ఆరోగ్యంగా ఉంటామన్నారు.సత్యనారాయణతో పాటు ఆకివీడుకు చెందిన జనసేన నాయకుడు జడ్డు దుర్గా ప్రసాద్ కూడా రక్తదానం చేశారన్నారు.